**Publication: Leader** **Date: Sunday, 21st December, 2014**

**Edition: Visakhapatnam**

# విద్యార్థుల టాలెంట్ కాంటెస్ట్



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న వెంకటరంగయ్య

**ద్వారకానగర్, డిసెంబర్ 20 (న్యూస్‌లీడర్):** విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీసేందుకు ఆంధ్రా బ్యాంకు ఇండియన్ ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో హ్యాపీ ఇండియా అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇండియన్ ఫస్ట్ బిజినెస్ యూనిట్ హెడ్ వెంకటరంగయ్య తెలిపారు. సీతమ్మధార ఆంధ్రా బ్యాంకు వద్ద విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ ఐదు సంవత్సరాల్లో ఎనిమిది వేల కోట్ల వ్యాపారం చేసిందని అందులో భాగంగా హ్యాపీ ఇండియా కార్యక్రమం ద్వారా పిల్లల్లో టాలెంట్‌ను గుర్తించే విధంగా ప్రభుత్వ పథకాల్లో స్వచ్ఛ భారత్, విద్యుత్ వినియోగం, ఆర్థిక సంక్షోభం, విద్యా రంగం, సొసైటీ మార్పు మీద విద్యార్థులు గ్రూపుగా ప్రాజెక్టు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం భారతదేశం మొత్తం నిర్వహిస్తున్నామని ఇప్పటికే నాలుగు వేల దరఖాస్తులు చేరాయని అందులో 500 మందిని ఎంపిక చేసుకున్నామన్నారు. ఇందులో ముఖ్యంగా 74 విశాఖ నుంచి వచ్చాయన్నారు. ఇందులో సెలక్ట్ అయిన ఒక్కో గ్రూపుకు ఆ ప్రాజెక్టు అభివృద్ధి కోసం 50 వేలు చొప్పున 25 గ్రూపులకు అందజేయనున్నట్టు వెల్లడించారు.

A Joint Venture of
Bank of Baroda
Legal & General
Andhra Bank